# VISWABHARATHI WISEWOODS

## PRACTICE SHEET

**GRADE : VIII – IX** **SUBJECT : TELUGU**

**I. ఛందస్సు – ఈ క్రింది ప్రశ్నలకు అడిగిన విధముగా జవాబులు గుర్తించి రాయండి :**

1. లఘువు ( I) ఏ విధమైన అక్షరాలపై నిల్చును? ( )

   అ) దీర్ఘాక్షరాలు ఆ) హ్రస్వాక్షరాలు

   ఇ) విసర్గతోకూడిన అక్షరాలు ఈ) పొల్లుతోకూడిన అక్షరాలు

2. దీర్ఘాక్షరాలపై నిల్చేది ఏది? ( )

   అ) గురువు (U) ఆ) లఘువు (I)

   ఇ) గురులఘువులు రెండూ (UI) ఈ) ఏదీకాదు

3. సంయుక్తాక్షర లేదా ద్విత్వాక్షరమునకు ముందున్న అక్షరంపై ఏది నిల్చును? ( )

   అ) గురువు (U) ఆ) లఘువు (I)

   ఇ) గురులఘువులు రెండూ (UI) ఈ) ఏదీకాదు

4. 'శ్రీరామ' అనే పదానికి గురు, లఘువులు గుర్తించండి. ( )

   అ) UUI ఆ) UIU ఇ) UUU ఈ) IUU

5. 'భ' గణమునకు గల గురులఘువులేవి? ( )

   అ) UIU ఆ) UII ఇ) UUU ఈ) III

6. మూడు గురువులు (UUU) గా కల్గిన గణమేది? ( )

   అ) న గణం ఆ) ర గణం ఇ) మ గణం ఈ) భ గణం

7. ఈ క్రింది వానిలో గురులఘువులు తప్పుగా గుర్తించినదేది? ( )

   అ) రాముడు (UII) ఆ) భీముడు (UII) ఇ) వీరుడు (IUU) ఈ) సూర్యుడు (UII)

8. పద్యపాదము యొక్క మొదటి అక్షరమును ఏమంటారు? ( )

   అ) ప్రాస ఆ) యతి ఇ) ప్రాసయతి ఈ) యతిప్రాస

9. ఈ క్రింది వానిలో 'జ' గణమును గుర్తించండి. ( )

   అ) UII ఆ) IUI ఇ) III ఈ) UUU

10. ప్రాస అనగా నేమి? ( )

    అ) ప్రతి పాదమునందును రెండవ అక్షరం ఆ) ప్రతి పాదమునందును మొదటి అక్షరం

    ఇ) ప్రతి పాదమునందును మూడవ అక్షరం ఈ) ప్రతి పాదమునందును ఆరవ అక్షరం

11. భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలు కల్గిన పద్యమేది? ( )

    అ) చంపకమాల ఆ) ఉత్పలమాల ఇ) మత్తేభం ఈ) శార్దూలం

12. 'ఉత్పలమాల' పద్యంలో ఎన్ని పద్యపాదాలుండును? ( )

అ) రెండు ఆ) ఆరు ఇ) నాలుగు ఈ) ఎనిమిది

13. చంపకమాల పద్యంలో వరుసగా వచ్చే గణాలేవి? ( )

అ) మ, స, జ, స, త, త, గ ఆ) న, జ, భ, జ, జ, జ, ర

ఇ) భ, ర, న, భ, భ, ర, వ ఈ) స, భ, ర, న, మ, య, వ

14. ప్రతీ పాదమునందు 21 అక్షరాలు కల్గిన పద్యమేది? ( )

అ) చంపకమాల ఆ) మత్తేభం ఇ) ఉత్పలమాల ఈ) శార్దూలం

15. ఈ క్రింది వానిలో తప్పుగా ఇవ్వబడినదేది? ( )

అ) ఉత్పలమాల – యతిస్థానం 10వ అక్షరం ఆ) చంపకమాల – యతిస్థానం 11వ అక్షరం

ఇ) మత్తేభం – యతిస్థానం 13వ అక్షరం ఈ) శార్దూలం – యతిస్థానం 13వ అక్షరం

16. స, భ, ర, న, మ, య, వ అనే గణాలుండే పద్యమేది? ( )

అ) మత్తేభం ఆ) ఉత్పలమాల ఇ) చంపకమాల ఈ) శార్దూలం

17. శార్దూల పద్యంలో ఉండే గణాలేవి? ( )

అ) మ, స, జ, స, త, త, గ ఆ) భ, ర, న, భ, భ, ర, వ

ఇ) న, జ, భ, జ, జ, జ, ర ఈ) స, భ, ర, న, మ, య, వ

18. 'సీతమ్మ' పదానికి గురులఘువులను గుర్తించండి? ( )

అ) UII ఆ) UUI ఇ) UIU ఈ) III

19. మూడు లఘువులు (III) గల్గిన గణమేది? ( )

అ) మ గణం ఆ) య గణం ఇ) న గణం ఈ) జ గణం

20. లగ గణానికి గల మరొక పేరేమిటి? ( )

అ) హ గణం ఆ) వ గణం ఇ) న గణం ఈ) ర గణం

## II. సంధులు – ఈ క్రింది ప్రశ్నలకు అడిగిన విధముగా జవాబులు గుర్తించి రాయండి :

21. పూర్వ, పర స్వరములకు ................ స్వరము ఏకాదేశమగుటను సంధి అంటారు. ( )

అ) పూర్వ ఆ) పర ఇ) పూర్వపర ఈ) ఏదీకాదు

22. సవర్ణములు అనగానేమి? ( )

అ) సమానమైన వర్ణములు ఆ) సమానముకాని వర్ణములు

ఇ) వ్యతిరేక వర్ణములు ఈ) ఏవీకావు

23. రామ + ఆలయం అనే పదాలలో పూర్వపదమేది? ( )

అ) ఆలయం ఆ) రామ ఇ) రామఆలయం ఈ) రామాలయం

24. ఏ, ఓ, అర్ లను ఏమంటారు? ( )

అ) వృద్ధులు ఆ) గుణాలు ఇ) పరుషాలు ఈ) సరళాలు

25. అ, ఇ, ఉ, ఋ లకు ................ లు పరమైన వాని దీర్ఘములు ఏకాదేశమగును. ( )

అ) సవర్ణాచ్చులు ఆ) అసవర్ణాచ్చులు ఇ) వేరే అచ్చులు ఈ) హల్లులు

26. 'విద్యార్థి' ఈ పదం ఏ సంధికి చెందినది? ( )

అ) గుణసంధి ఆ) సవర్ణదీర్ఘసంధి ఇ) యణాదేశసంధి ఈ) వృద్ధిసంధి

27. 'నంది + ఈశ్వరుడు' పదాన్ని కలుపగా వచ్చేరూపమేది? ( )

అ) నందీశ్వరుడు ఆ) నందేశ్వరుడు ఇ) నందిఈశ్వరుడు ఈ) నందుఈశ్వరుడు

28. 'వృద్ధులు' అని వేటిని అంటారు? ( )

అ) ఎ, ఒ ఆ) ఐ, ఔ ఇ) ఋ, ఎ ఈ) ఒ, ఓ

29. అకారమునకు ఏ, ఐ లు పరమైనపుడు 'ఐ' కారమును, ఓ, ఔ లు పరమైన ఔకారమును ఏకాదేశమగును.

ఇది ఏ సంధి యొక్క సూత్రము? ( )

అ) సవర్ణదీర్ఘసంధి ఆ) గుణసంధి ఇ) యణాదేశసంధి ఈ) వృద్ధిసంధి

30. ఇ, ఉ, ఋ లకు ................ పరమైన క్రమముగా య, వ, ర లు ఆదేశమగును. ( )

అ) అసవర్ణాచ్చులు ఆ) సవర్ణాచ్చులు ఇ) హల్లులు ఈ) ఉభయాక్షరాలు

31. 'యణ్ణులు' అని వేటిని అంటారు? ( )

అ) య, వ, ర ఆ) శ, ష, ళ ఇ) స, శ, ష ఈ) ల, ళ, హ

32. ద్విరుక్త టకారము అనగానేమి? ( )

అ) ట్ట ఆ) ట ఇ) ర ఈ) ఠ

33. కర్మధారయంబున మువర్ణమునకు పుంపులగు. – ఇది ఏ సంధి యొక్క సూత్రము? ( )

అ) యణాదేశసంధి ఆ) వృద్ధిసంధి ఇ) పుంప్వాదేశసంధి ఈ) గుణసంధి

34. గంధపుచెక్క – ఈ పదాన్ని విడదీయండి. ( )

అ) గంధము + చెక్క ఆ) గంధపు + చెక్క ఇ) గంధ + చెక్క ఈ) గంధపుచె + క్క

35. 'చిట్టెలుక' – సంధి పేరేమిటి? ( )

అ) వృద్ధిసంధి ఆ) ద్విరుక్తటకారాదేశసంధి

ఇ) గుణసంధి ఈ) పుంప్వాదేశసంధి

36. సవర్ణదీర్ఘసంధికి చెందిన ఉదాహరణను గుర్తించండి. ( )

అ) అష్టైశ్వర్యము ఆ) దేశోన్నతి ఇ) రామాలయం ఈ) అభ్యున్నతి

37. 'మాతౄణం' – సంధి పేరేమిటి? ( )

అ) సవర్ణదీర్ఘసంధి ఆ) గుణసంధి ఇ) యణాదేశసంధి ఈ) వృద్ధిసంధి

38. 'నర + ఇంద్ర' – పదాన్ని కలపండి. ( )

అ) నరఇంద్ర ఆ) నరేంద్ర ఇ) నరీంద్ర ఈ) నరిఇంద్ర

39. అభి + ఉన్నతి = అభ్యున్నతి ఈ పదం ఏ సంధికి చెందినది? ( )

అ) యణాదేశసంధి ఆ) గుణసంధి ఇ) వృద్ధిసంధి ఈ) సవర్ణదీర్ఘసంధి

40. “అ” నుండి “ఔ” వరకు గల అక్షరాలకు గల పేరేమిటి? ( )

అ) హల్లులు ఆ) అచ్చులు ఇ) ఉభయాక్షరాలు ఈ) సంయుక్తాక్షరాలు

## III. సమాసములు – ఈ క్రింది ప్రశ్నలకు అడిగిన విధముగా జవాబులు గుర్తించి వ్రాయండి :

41. వేరు వేరు అర్థాలు గల పదాలు ఏకపదముగా సమసించుటను ఏమంటారు? ( )

అ) అలంకారం ఆ) సమాసం ఇ) జాతీయం ఈ) సామెత

42. ‘సీతాపతి’ అనే సమాస పదంలో ఉత్తర పదమేది? ( )

అ) సీత ఆ) పతి ఇ) సీతాపతి ఈ) ఏదీకాదు

43. కర్మధారయము అంటే ఏమిటి? ( )

అ) విశేషణ, విశేష్యములతో కూడినది ఆ) విశేషణ, సర్వనామాలతో కూడినది

ఇ) విశేషణ, అవ్యయములతో కూడినది ఈ) విశేషణ, క్రియ, అవ్యయములతో కూడినది

44. విశేష్యము అంటే ఏమిటి? ( )

అ) సర్వనామము ఆ) నామవాచకము ఇ) క్రియ ఈ) అవ్యయము

45. ఉపమేయ, ఉపమానాలకు అభేదం (ఆరోపణ) చెప్పే సమాసమేది? ( )

అ) రూపక సమాసం ఆ) ద్విగు సమాసం ఇ) ద్వంద్వ సమాసం ఈ) బహువ్రీహి సమాసం

46. క్రోధాగ్ని – సమాసం పేరేమిటి? ( )

అ) ద్విగు సమాసం ఆ) బహువ్రీహి సమాసం ఇ) రూపక సమాసం ఈ)ద్వంద్వ సమాసం

47. ఉభయపద అర్థ ప్రాధాన్యతనిచ్చే సమాసమేది? ( )

అ) ద్విగు సమాసం ఆ) ద్వంద్వ సమాసం ఇ) బహువ్రీహి సమాసం ఈ) రూపక సమాసం

48. ‘తల్లిదండ్రులు’ – సమాసం పేరేమిటి? ( )

అ) ద్వంద్వ సమాసం ఆ) ద్విగు సమాసం ఇ) రూపక సమాసం ఈ) బహువ్రీహి సమాసం

49. అన్యపద అర్థ ప్రాధాన్యము గల సమాసమేది? ( )

అ) ద్వంద్వ సమాసం ఆ) బహువ్రీహి సమాసం ఇ) ద్విగు సమాసం ఈ) రూపక సమాసం

50. ముక్కంటి – సమాసం పేరేమిటి? ( )

అ) బహువ్రీహి సమాసం ఆ) ద్వంద్వ సమాసం ఇ) ద్విగు సమాసం ఈ) రూపక సమాసం

51. పూర్వపదము సంఖ్యను తెలియజేయు సమాసమేది? ( )

అ) ద్విగు సమాసం ఆ) ద్వంద్వ సమాసం ఇ) రూపక సమాసం ఈ) బహువ్రీహి సమాసం

52. ‘నవరసాలు’ – సమాసం పేరేమిటి? ( )

అ) ద్వంద్వ సమాసం ఆ) ద్విగు సమాసం ఇ) రూపక సమాసం ఈ) బహువ్రీహి సమాసం

53. ‘జ్ఞానజ్యోతి’ – విగ్రహ వాక్యరూపమేది? ( )

అ) జ్ఞానంతో జ్యోతి ఆ) జ్ఞానమనెడి జ్యోతి ఇ) జ్ఞానం వలన జ్యోతి ఈ) జ్ఞానం కొరకు జ్యోతి

54. 'అన్నదమ్ములు' – విగ్రహ వాక్యరూపమేది? ( )

అ) అన్న మరియు తమ్ముడు ఆ) అన్న మరియు తమ్ములు

ఇ) అన్నలు మరియు తమ్ముడు ఈ) అన్నలు మరియు తమ్ములు

55. 'శాంతిమంత్రం' – సమాసం పేరేమిటి? ( )

అ) ద్విగు సమాసం ఆ) రూపక సమాసం ఇ) బహుబ్రీహి సమాసం ఈ) ద్వంద్వ సమాసం

56. 'చతుర్ముఖుడు' – విగ్రహవాక్య రూపమేది? ( )

అ) నాలుగు ముఖములు కలవాడు ఆ) నాలుగు ముఖములు

ఇ) ముఖములు కలవాడు ఈ) నాలుగు కలవాడు

57. 'సీతారాములు' – సమాసం పేరేమిటి? ( )

అ) ద్విగు సమాసం ఆ) ద్వంద్వ సమాసం ఇ) రూపక సమాసం ఈ) బహుబ్రీహి సమాసం

58. ఈ క్రింది వానిలో ద్విగు సమాసం కాని పదమేది? ( )

అ) అష్టదిక్కులు ఆ) రెండు జడలు ఇ) మూడు కర్రలు ఈ) రామలక్ష్మణులు

59. ఈ క్రింది వానిలో బహుబ్రీహి సమాసపదమేది? ( )

అ) కూరగాయలు ఆ) అన్నదమ్ములు ఇ) చతుర్ముఖుడు ఈ) తల్లిదండ్రులు

60. ఈ క్రింది వానిలో ద్వంద్వ సమాసము యొక్క నిర్వచనమేది? ( )

అ) అన్యపద అర్థ ప్రాధాన్యత గలది ఆ) ఉభయపద అర్థప్రాధాన్యత గలది

ఇ) పూర్వపదం సంఖ్యను తెలియజేయునది ఈ) ఉపమేయాన్ని ఆరోపించేది

## IV. అలంకారాలు – ఈ క్రింది ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబులు గుర్తించి రాయండి.

61. కావ్యానికి అందాన్ని చేకూర్చేవి ఏవి? ( )

అ) సమాసాలు ఆ) అలంకారాలు ఇ) సంధులు ఈ) ఏవికావు

62. అలంకారాలు ఎన్ని రకాలు? ( )

అ) మూడు ఆ) రెండు ఇ) ఆరు ఈ) ఎనిమిది

63. ఉపమేయము అంటే ఏమిటి? ( )

అ) పోల్చబడ్డ వస్తువు ఆ) పోలిక చెప్పిన వస్తువు

ఇ) పోలికలేని వస్తువు ఈ) ఏదీకాదు

64. అర్థానికి ప్రాధాన్యతను ఇచ్చే అలంకారాలను ఏమంటారు? ( )

అ) శబ్దాలంకారాలు ఆ) అర్థాలంకారాలు ఇ) శబ్ద, అర్థఅలంకారాలు ఈ) ఏదీకాదు

65. ఉపమానము అంటే ( )

అ) పోలిక ఆ) ఆరోపణ ఇ) ఆక్షేపణ ఈ) అవరోహణ

66. ఉపమేయముతో ఉపమానమును పోల్చిచెప్పే అలంకారమేది? ( )

అ) అతిశయోక్తి అలంకారం ఆ) ఉపమాలంకారం

ఇ) రూపక అలంకారం ఈ) అర్థాంతరన్యాస అలంకారం

67. “ఆ ఏనుగు నల్లని కొండ వలె ఉన్నది” ఈ వాక్యములో ఏ అలంకారం దాగి ఉన్నది? ( )

అ) క్రమాలంకారం ఆ) అతిశయోక్తిఅలంకారం

ఇ) ఉపమానఅలంకారం ఈ) అర్థాంతరన్యాసఅలంకారం

68. “భోజనం అమృతమువలె మధురంగా ఉంది”. ఈ వాక్యములో ఉపమానము ఏది? ( )

అ) భోజనం ఆ) అమృతం ఇ) వలె ఈ) మధురం

69. గోరంత విషయాన్ని కొండంత చేసి చెప్పే అలంకారమేది? ( )

అ) అతిశయోక్తిఅలంకారం ఆ) ఉపమాలంకారం

ఇ) క్రమాలంకారం ఈ) అర్థాంతరన్యాసఅలంకారం

70. ఓ రాజా నీకీర్తి హంసవలె తాండవించుచున్నది.” ఈ వాక్యములో ఉపమావాచక పదమేది? ( )

అ) కీర్తి ఆ) హంస ఇ) వలె ఈ) రాజా

71. “హైదరాబాదులోని మేడలు ఆకాశాన్ని తాకుతున్నాయి.” ఈ వాక్యంలోని ఏ అలంకారం దాగి ఉన్నది. ( )

అ) అతిశయోక్తి ఆ) ఉపమ ఇ) క్రమ ఈ) అర్థాంతరన్యాస

72. ఈ క్రింది ఇచ్చిన వాక్యాలలో అతిశయోక్తి అలంకారానికి చెందినదేది? ( )

అ) ఆమె జడ నల్లని త్రాచుపాము వలె ఉన్నది ఆ) మాపొలంలో బంగారం పండింది

ఇ) సీత ముఖం చంద్రబింబము వలె అందంగా ఉన్నది

ఈ) ఓ రాజా నీకీర్తి హంస వలె తాండవించుచున్నది

73. ఈ క్రింది వాక్యాలలో ఉపమాలంకారాన్ని గుర్తించండి. ( )

అ) కొందరి కళ్ళు ఏనుగు కళ్ళులాగా ఉన్నాయి ఆ) అతడు తాటి చెట్టంత పొడుగుగా ఉన్నాడు

ఇ) మాపొంలో బంగారం పండింది ఈ) నా చెఱువులో కోటిరకాల కప్పలున్నాయి

74. సామాన్యాన్ని విశేష విషయంతోనూ, విశేషాన్ని సామాన్య విషయంతోనూ సమర్థించి చెప్పే అలంకారమేది?

అ) ఉపమఅలంకారం ఆ) క్రమఅలంకారం ( )

ఇ) అర్థాంతరన్యాసఅలంకారం ఈ) అతిశయోక్తిఅలంకారం

75. “హనుమంతుడు సముద్రాన్ని దాటాడు. మహాత్ములకు సాధ్యంకానిది ఏమున్నది” దీనిలో దాగి ఉన్న అలంకారమేది? ( )

అ) క్రమాలంకారం ఆ) అర్థాంతరన్యాసఅలంకారం

ఇ) ఉపమాలంకారం ఈ) అతిశయోక్తిఅలంకారం

76. “నా చెఱువులో కోటిరకాల కప్పలున్నాయి” దీనిలో దాగి ఉన్న అలంకారమేది? ( )

అ) ఉపమాలంకారం ఆ) అతిశయోక్తిఅలంకారం

ఇ) క్రమాలంకారం ఈ) అర్థాంతరన్యాసఅలంకారం

77. ఆనర్తకి నెమలి వలె నాట్యం చేస్తుంది. దీనిలో దాగి ఉన్న అలంకారమేది? ( )

అ) ఉపమాలంకారం ఆ) క్రమాలంకారం

ఇ) అర్థాంతరన్యాసఅలంకారం ఈ) అతిశయోక్తిఅలంకారం

78. “ఆమె ముఖం చంద్రబింబము వలె మనోహరముగా ఉంది.” ఈ వాక్యములో ఉపమాన, ఉపమేయాలకు సంబంధించిన సమానధర్మమును తెలిపే పదమేది? ( )

అ) ముఖము ఆ) చంద్రబింబం ఇ) మనోహరము ఈ) వలె

79. ఒక క్రమముగానున్న పదములకు అదే క్రమముతో అన్వయమును కలిగించి చెప్పే అలంకారమేది? ( )

అ) క్రమాలంకారం ఆ) ఉపమాలంకారం

ఇ) అతిశయోక్తిఅలంకారం ఈ) అర్థాంతరన్యాసఅలంకారం

80. “ధనమును విద్యను లక్ష్మీ సరస్వతులిచ్చెదరు గాక” దీనిలో గల అలంకారమేది? ( )

అ) అతిశయోక్తి అలంకారము ఆ) క్రమాలంకారము

ఇ) ఉపమాలంకారము ఈ) అర్థాంతరన్యాసఅలంకారము